4. కులభేదములు గల్పించి - కుటిలమందు - బలముగ బ్రతుకుచుండు = ఇల మాయవాదుల - కిఁక నేమి గతిలేక - పలుగొరుకులు నుండె - బాధల పాలయ్యెడు ॥కోప॥

5. మీఁది దేవునివలనను - యియ్యంబడెడు - వేద మొక్కటి సత్యము = ఆధారమైయుండు నాత్మరక్షణ కది - సాధులైనమ్మని భేదకులకు నెంతో ॥కోప॥

## 233 క్రీస్తుని రెండవ రాకడ

రా- పంతువరాళి (చాయ: వందనం నీకె) తా - చాపు

వచ్చును క్రీస్తు వచ్చును - భూలోకమునకు - వచ్చును - క్రీస్తు వచ్చును = చెచ్చెరను మేఘములపై రవ - మిచ్చు బూర సునాదములతో - హెచ్చుగను దూతస మూహము - లచ్చుగను సేవింపగ్రక్కున ॥వచ్చును॥

1. అంతటను సకల భూజనులు - వింతగను బూర ధ్వనియు విని - నంతలోనె సజీవులై ప్రభు - చెంత నిల్తు రపార మహిమను ॥వచ్చును॥

2. ఒనరగనుఁదన మేఘ సింహా - సనముపైఁ గూర్చుండి పావన - జనుల బారుల నిరుపార్శ్వము - లను విభజనముఁ జేయు నిక్కము ॥వచ్చును॥

3. అదను నిది యని హృదయముల ప్రభు - పదయుగళ సున్నతియెఱుంగక - మద దు రేచ్ఛల గెదరు పాపుల - హృదయములు చెదరి భీతిల్లఁగ ॥వచ్చును॥

4. అమిత పాపాత్ముల నరకలో - కమునఁ బడవైచి సుజన సమూ - హముల దనవెను వెంటఁ గొని చను - విమల నిత్య కిరీటము లొసఁగఁ ॥వచ్చును॥

5. తల్లి పిల్లల నెడబాసియు - నల్లకల్లోలముగ భువిపై - తల్లడిల్లుచు నౌకరి నౌక్కరు - నెల్లకాలము జూడని గడియ ॥వచ్చును॥

- రావూరి లక్ష్మయ్య



## 234 ఆయన వచ్చు వేళాయెను

రా - కళ్యాణి (చాయ: సంతోషింపరె) తా - అట

యేసు వచ్చెడి వేళాయె సోదరులారా - కాశమేఘములతోను = భాసురమగుతన నివాసంబునకుమనల - దీసుకపోయిప్రకాశితులను జేయ ॥యేసు॥

1. నిద్రమేల్కొను వేళాయె సమయము దెలిసి-ఓరిమితో నుండరే = భద్రముగా శత్రుయుపద్రవమును దాటి - సిద్ధపడుఁడి ప్రభునియొద్ద నివసించుటకు ॥యేసు॥

2. తనువును బలిపెట్టిన మన రక్షకుఁడు- ఘన మహిమలోకి వెళ్లి = తన యింట స్థలములు మనకు సిద్ధముఁజేసి - చనుదెంచు వేళాయె కనిపెట్టి యుందాము. ॥యేసు॥

3. చాలారాత్రి గతించెను సోదరులారా - వెలుగు సమీపించెను = వేల దూతలతోడ యేసయ్యవచ్చును - కాలగురుతులగని మేలుకొనరవేగ ॥యేసు॥

4. శోధన కాలమిదే యీధరణిలో - బాధలురావచ్చును = నాధుఁడైన యేసుపాదముల కడనుండ - యేది కీడుచేయలేదు మనపై నెపుడు ॥యేసు॥

5. మనలను ప్రేమించుచూ మన పాపముల-దనరక్తమున గడుగుచు = ఘన దేవునికి నర్చకులనుజేసిన ప్రభుని - కొనియాడి బలమహిమలను జెల్లింతుము నిరత ॥యేసు॥

- చదలవాడ తామస్

## 235 ప్రభు పునరాగమన గీతిక

(చాయ: ఇదియే సమయంబు)

ప్రభు - పునరాగమరీతి విను - మో ప్రభాతగీతి - చయ్యన రానయె జ్యోతి - సమయంబులేదు ధాత్రి ॥ప్రభు॥